క్లుప్తంగా

లాలీతండాలో తీజ్ సంబురం



వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

మఠంపల్లి : మండలంలోని లాలీతండాలో గిరిజనులు శుక్రవారం తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. యువతులు తొమ్మిది రోజుల పాటు ఇళ్ల వద్ద నీరు పోసి పెంచిన గోధుమ నారు బుట్టలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా యువతులు, గిరిజనులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోతు బోడీ, రమేష్‌నాయక్, బాలునాయక్ తదితరులు ఉన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ



రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంపీపీ పార్వతి

మఠంపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు, మందులను పరిశీలించారు. పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. సీజనల్ వ్యాధులతో వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ కొండా నాయక్, వైద్యసిబ్బంది ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

మఠంపల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో జరిగిన అత్యవసర సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేయాలన్నారు. ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, ఏపీఓ ఉమాదేవి, అధికారులు, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయం హుండీ ఆదాయం రూ 1.18 లక్షలు

హుజూర్‌నగర్ : పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీభీమలింగేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. గోపాలపురం ఆంజనేయస్వామి ఆలయ ఈఓ టీవీ చలపతి సమక్షంలో 8 నెలల హుండీ తెరచి లెక్కించగా రూ.1.18 లక్షలు వచ్చినట్లు ఈఓ గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు రెంటాల రవి శర్మ, ఆలయ చైర్మన్ కీత మల్లికార్జున్ రావు, గుండా రమేష్, పి.అశోక్, వి.పద్మావతి, సుజాత, కళావతి, నాగేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చౌటపల్లి అభివృద్ధికి 'మైహోం' సహకారం



చెక్కు అందజేస్తున్న మైహోం సిమెంట్స్ పరిశ్రమ అధికారులు

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం, తదితర అభివృద్ధి పనులకుగాను శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కృష్ణవేణినరేష్, జూనియర్ పంచాయతీ కార్యదర్శి కవితకు మైహోం సిమెంట్స్ పరిశ్రమ నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో కింద రూ.10 లక్షల చెక్కును పరిశ్రమ యూనిట్‌హెడ్ శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమంలో పరిశ్రమ జీఎం నాగేశ్వరరావు, అడ్వైజర్ జగన్నాథరావు, మైన్స్ జీఎం శ్రీనివాసరావు, ఏజీఎం శ్రీనివాస్, రత్నం, శ్రీహరి, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ఎస్ఐ పరమేష్‌కు సన్మానం

నేరేడుచర్ల : నేరేడుచర్ల నూతన ఎస్ఐ పచ్చిపాల పరమేష్‌ను శుక్రవారం పెరిక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెరిక సంఘం అధ్యక్షుడు కీత భద్రయ్య, ప్రధాన కార్యదర్శి పిన్నెని జనార్దన్, వనపర్తి శ్రీనివాస్, కనకారావు, మల్లేశ్‌రావు, సైదులు, వెంకయ్య, విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

క్రైస్తవులపై దాడులకు నిరసనగా ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్లు

గరిడేపల్లి : మణిపూర్‌లో క్రైస్తవులు, చర్చీలపై దాడులకు నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడలిలో పాస్టర్లు మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు దేవసహాయం, ఉదయ్‌బాబు, రవికాంత్, జెజె సామ్యూల్ సన్, బెంజిమెన్, మత్తయి, ఫిలిప్, సుధాకర్‌రావు, జాకబ్, దయాకర్, ఆమోస్, పీటర్, ధర్మయ్య, ప్రభుకిరణ్, యశ్రోన్ ఉన్నారు.

ఉత్తమ గ్రామం.. అవార్డుకు 'సై'తం

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డు పోటీలో కొండాపురం

- జిల్లాలో ఎంపిక చేసిన 15 గ్రామాల్లో ఇది ఒకటి
- గ్రామంలో నూరుశాతం మరుగుదొడ్లు
- పూర్తిస్థాయిలో ఇంకుడు గుంతలు ఏర్పాటుకు చర్యలు



కొండాపురంలో ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు



ఓ ఇంట్లో నిర్మిస్తున్న ఇంకుడుగుంత

చిలుకూరు : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డు పోటీలకు మండలంలోని కొండాపురం గ్రామం ఎంపికైంది. జిల్లాలో అవార్డు పోటీలకు ఎంపికైన 15 గ్రామ పంచాయతీల్లో కొండాపురం గ్రామం ఒకటి. అయితే ఈ అవార్డుకు ఎంపిక కావాలంటే గ్రామంలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి, ఇంకుడు గుంత ఉండాలి. ఈమేరకు కేంద్ర బృందం గ్రామంలో పర్యటించి నిబంధనల ప్రకారం 100 శాతం మార్కులు వేస్తేనే గ్రామం స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుకు ఎంపిక అవుతుంది. దీంతో మండల స్థాయి అధికారులు, ఉపాధి హామీ అధికారులు ఈ గ్రామంపై పూర్తి స్థాయిలో పోకస్ పెట్టారు. ప్రతీరోజు అధికారులు గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు ఉన్నాయా లేవా అని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు.

నూరుశాతం మరుగుదొడ్లు పూర్తి..

కాగా, ఈ గ్రామంలో 500 ఇళ్లు ఉండగా 100 శాతం మరుగుదొడ్లు ఉన్నాయి. 320 ఇళ్లలో ఇంకుడు గుంతలు తీయించారు. 100 శాతం ఇంకుడు గుంతలు తీయించేందుకు ఉపాధి హామీ అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. సర్పంచ్ వేనేపల్లి సుగుణమ్మ సహకారంతో ఇంటింటికి తిరుగుతూ ఇంకుడు గుంతలు నిర్మిస్తున్నారు. ఇక అవార్డు పోటీకి ఎంపిక కావడంతో జిల్లా స్థాయి అధికారులు కూడా గ్రామాన్ని నిత్యం పర్యవేక్షిస్తున్నారు. గతంలో కొండాపురం గ్రామం ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచింది. దీంతో గతంలో ప్రభుత్వం జిల్లాలోని ఉత్తమ గ్రామ పంచాయతీగా ఈ గ్రామాన్ని ఎంపిక చేసింది. గ్రామం నుంచి కొత్త కొండాపురం గ్రామానికి వెళ్లే దారిలో ఉపాధి హామీ నిధులతో ఒకే చోట శ్మశాన వాటిక నిర్మాణం, పల్లెప్రకృతి వనం, డంపింగ్ యార్డు , తడి, పొడి చెత్త కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలుస్తోంది.

ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపడుతున్నాం



మా గ్రామం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డు పోటీకి ఎంపికైంది. దీంతో గ్రామంలో 100 శాతం మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మించేందుకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే 100 శాతం మరుగుదొడ్లు పూర్తయ్యాయి. 70 శాతం ఇంకుడు గుంతలు పూర్తి చేశాం. అధికారుల సహకారంతో మిగతా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపడుతున్నాం. ఇందుకు గ్రామస్తులు పూర్తి స్థాయిలో సహకరించాలి.

– వేనేపల్లి సుగుణమ్మ, సర్పంచ్, కొండాపురం

శాంతి భద్రతలను పరిరక్షించాలి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో పోలీస్ అధికారులు నిక్కచ్చిగా వ్యవహరించి శాంతి భద్రతలను పరిరక్షించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన కోదాడ డీఎస్పీ ప్రకాష్ శుక్రవారం ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో శాంతి, భద్రతలు, మహిళల రక్షణ, ట్రాఫిక్, సేఫ్టీ, జూలయిల ఆటకట్టింపు తదితర అంశాలపై వారు చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారక్షణలో పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎవరినీ ఉపేక్షించవద్దని చెప్పారు. సమావేశంలో సీఐ రామలింగారెడ్డి, ఎస్ఐ హరికృష్ణ పాల్గొన్నారు.

త్వరలో 'డబుల్' ఇళ్ల గృహప్రవేశాలు



డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలిస్తున్న కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు

కోదాడ : పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో లబ్ధిదారుల చేత త్వరలో గృహప్రవేశం చేయించనున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. శుక్రవారం వారు డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద మౌలిక వసతుల పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో 560 డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి వాటిని అర్హులైన వారికి పారదర్శకంగా అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇళ్ల వద్ద మౌలిక వసతులైన డ్రెయినేజీ, తాగునీటి సౌకర్యం పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, త్వరలో పనులు పూర్తవుతాయని తెలిపారు. కార్యక్రమంలో చందు నాగేశ్వరరావు, కల్లూరి పద్మజ, కోట మధు, గుండెల సూర్యానారాయణ, కందుల చంద్రశేఖర్, మదార్, ఖదీర్, కట్టెబోయిన శ్రీను, అలవాల వెంకట్, వంటిపులి శ్రీను, స్వామినాయక్, అధికారులు సతీష్‌బాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి



నడిగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంజియాదవ్

నడిగూడెం : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్.అంజి యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాలలో ఆయన మన ఊరుకు– మన గడపకు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తోట కమలాకర్, వెంకటేష్, బాబు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో నీలి జెండా ఎగురవేస్తాం



జెండా ఆవిష్కరిస్తున్న బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేష్ చౌహాన్

కోదాడ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నుంచి బీఎస్పీ పార్టీ తరపున చాకలి ఐలమ్మ వారసుడిగా పిల్లుట్ల శ్రీనివాస్‌ను బరిలో నిలుపుతామని ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేష్ చౌహాన్ ప్రకటించారు. శుక్రవారం కోదాడలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో బీఎస్పీ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కోదాడలో బీఎస్పీ నీలి జెండా ఎగరడం ఖాయమన్నారు. జనాభాలో 70 శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికారం కావాలని పోరాడుతున్న ఏకైక పార్టీ బీఎస్పీ అని అన్నారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు రాపోలు నవీన్, జిల్లా అధ్యక్షుడు బుడిగం మల్లేష్ యాదవ్, పిడమర్తి దశరథ, రామారావు, ఏసుబాబు, శ్రావణ్‌కుమార్, చింతల రమేష్, కృష్ణ, షర్మిల, వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు.

వాసవి, వనిత క్లబ్‌ల సేవలు అభినందనీయం



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, వాసవి, వనిత క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : వాసవి, వనిత క్లబ్‌ల సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా సేవ, పకృతి సేవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసి మొక్కలు నాటారు. అనంతరం రామాపురంలోని ప్రాథమిక పాఠశాలకు 500 లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు వాటర్ ట్యాంకులు, శివాజీనగర్‌లో వర్షానికి ఇళ్లు కూలిపోయిన ఇంజమూరి వెంకటేశ్వర్లుకు 25 కేజీల బియ్యంతో పాటు రూ. 5 వేలు, బాలింతలు, వృద్ధులకు నెలవారి పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, కొదడమగుండ్ల సరిత, ప్రధానోపాధ్యాయులు ఎల్, శ్రీనివాస్‌రావు, బట్టు మధు, వాసవి క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి, వాసవి, వనిత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, గజ్జల కోటేశ్వర్‌రావు, పోలిశెట్టి అశోక్, కందిబండ శ్రీనివాసరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రావు, గోపాలకృష్ణ, రమేష్, పుల్లయ్య, అశోక్, కిషన్, రామ్మూర్తి, మహాలక్ష్మి, నిర్మల, నాగలక్ష్మి, సరస్వతి తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై పోస్టు కార్డు ఉద్యమం



సీఎం కేసీఆర్‌కు పోస్టు కార్డులు పంపుతున్న జర్నలిస్టులు

హుజూర్‌నగర్ : ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌కు పోస్టు కార్డు ఉద్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో సీఎం కేసీఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, జర్నలిస్టులు డి శేషంరాజు, డి.రాంరెడ్డి, బి.శ్రీనివాసచారి, బి.నాగేశ్వరరావు, కె.అంజయ్య, ఐ.రామకృష్ణ, ఏ.సత్య సాయికుమార్, ఐ.రామకృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాన్ని ఉధృతం చేయాలి



మాట్లాడుతున్న అంజన్న

హుజూర్‌నగర్ : ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ టి.అంజన్న మాదిగ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నియోజకవర్గ ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధనకై జరిగే పోరాటంలో నూతన నాయకత్వం నిర్మించాలని అన్నారు. ఆగస్టు రెండవ వారంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు కె.ఆంజనేయులు, ఎస్.వినోద్, ఎం.గోపి, బి.వీరబాబు, ఆర్.రమేష్, ఎ.సైదులు, బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ అపాయింట్‌మెంట్ ఇప్పించాలి

గరిడేపల్లి : రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం కేసీఆర్‌కు విన్నవించేందుకు ఆయన అపాయింట్‌మెంట్ ఇప్పించాలని ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు భారత జాతీయ వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగుల సంఘాల నేతలతో చర్చించేందుకు కేసీఆర్ ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు కుర్ర గోపినాయక్, మధుయాదవ్, నరేష్, నాగమణి, రమాదేవి, పుల్లయ్య, లక్ష్మీనారాయణ ఉన్నారు.

వరద ఉధృతి తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలి

- ఆర్డీఓ సూర్యనారాయణ, డీఎస్పీ ప్రకాశ్



కోదాడరూరల్ : ఉధృతంగా ప్రవహిస్తున్న పాలేరు వాగు

అనంతగిరి : మండలంలోని పాలేరు వాగు పరివాహక ప్రాంత ప్రజలు వరద నీటి ఉధృతి తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, డీఎస్పీ బి.ప్రకాశ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోండ్రియాలలో ఆర్డీఓ, కిష్టాపురంలో డీఎస్పీ పాలేరు వాగును పరిశీలించారు. గోండ్రియాలలో వరదకు శ్మశాన వాటిక మునిగిందని, గడ్డివాములు, విద్యుత్ స్తంభాలు కొట్టుకుపోయినట్లు తెలిపారు. కిష్టాపురం ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. వారి వెంట తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీఓ జగదీష్, ఆర్ఐ జానీపాష, కార్యదర్శి వీరప్రభాకర్, సర్పంచ్‌లు నెల్లూరి లీలావతి బాబురావు, జానమ్మవెంకటప్పయ్య, రెవెన్యూ సిబ్బంది వీఆర్ఏలు షేక్ మదార్, ఆర్ నాగమణి, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ఉధృతంగా పాలేరు వాగు

కోదాడరూరల్ : వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పాలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువన ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్‌కు భారీగా వరద నీరు చేరడంతో గేట్లు పూర్తిగా ఎత్తారు. దీంతో పాలేరు వాగులో శుక్రవారం నీటి ప్రవాహం పెరిగింది. వాగు సమీపంలోని పంట పొలాలు నీటి మునిగాయి. వాగు పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

వర్షానికి కూలిన ఇల్లు

కోదాడ : మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని 34వ వార్డులో సోమపంగు సామ్రాజ్యం ఇల్లు శుక్రవారం ఉదయం కూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. స్థానిక నాయకులు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి పంచనామా నిర్వహించారు. బాధితులను ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు గంధం పాండు, చీమ శ్రీను, వెంకయ్య, సత్యవతి తదితరులు కోరారు.

నీట మునిగిన పొలాల పరిశీలన

మోతె : వర్షాలకు మండలంలో మునిగిపోయిన పంట పొలాలను శుక్రవారం కోదాడ డీఎస్పీ వీరరాఘవులు, మోతె తహసీల్దార్ యాదగిరి పరిశీలించారు. వరద ఉధృతి అధికంగా ఉన్నందున ఎవ్వరూ బోర్లు, కరెంట్ మోటార్ల వద్దకు వెళ్ల వద్దని తహసీల్దార్ రైతులకు సూచించారు. రావిపహాడ్ పెద్ద చెరువు, గంధ్ల చెర్వులు అలుగుపోస్తున్నందున విభళాపురం– మామిళ్లగూడెం గ్రామాల వాగు ప్రవహిస్తోందని కావున ఆయా గ్రామాల ప్రజలు అటు వైపు నుంచి ప్రయాణించవద్దన్నారు. రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, రైతులు ఉన్నారు.



అనంతగిరి : గోండ్రియాలలో పాలేరు వాగును పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ



అనంతగిరి : కిష్టాపురంలో పాలేరు వాగును పరిశీలిస్తున్న డీఎస్పీ ప్రకాశ్



మోతె : ప్రవహిస్తున్న విభళాపురం వాగు

ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి

మఠంపల్లి : మండలంలోని అలుగు పోస్తున్న చౌటపల్లి చెరువును శుక్రవారం ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ అధికారులతో కలిసి పరిశీలించారు. చౌటపల్లి బ్రిడ్జిపై నుంచి మేళ్లచెరువు మండలానికి రాకపోకలు సాగించేవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ కొండానాయక్, జూనియర్ పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు ఉన్నారు.

బేతవోలు చెరువు కట్ట పరిశీలన

చిలుకూరు : మండలంలోని బేతవోలు వీర్లదేవి చెరువు కట్టను శుక్రవారం కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా నారాయణపురం ఊర చెరువును రెవెన్యూ అధికారులు పరిశీలించారు. తహసీల్దార్ రాజేశ్వరి, ఇరిగేషన్ డీఈ స్వప్న, ఏఈఈ మానస, ఆర్ఐ సీతయ్య, కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.



చిలుకూరు : బేతవోలులో వీర్లదేవి చెరువు కట్టను పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ



మఠంపల్లి : చౌటపల్లిలో ఊరచెరువును పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు



మోతె : నర్సింహాపురం- ఉర్లుగొండ బ్రిడ్జి వద్ద పంట పొలాలను పరిశీలిస్తున్న అధికారులు

సాగునీరు విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలి

హుజూర్‌నగర్ : నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో పంట లకు సాగునీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని టీడీపీ నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మండవ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వానకాలం సీజన్ ప్రారంభమై నెల రోజులు దాటినప్పటికీ ఎలాంటి ప్రకటన రాకపోవడంతో పంటలు వేయాలా వద్దా అని రైతులు అయోమయానికి గురవుతున్నారన్నారు.

సాగర్ నీరు విడుదల చేయాలి

గరిడేపల్లి : నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సాగు నీరు విడుదల చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని శుక్రవారం కోరారు. సాగర్ ఆయకట్టు పరిధిలో బోర్లు, బావుల కింద ఇప్పటికే నాట్లు వేస్తున్నారని, సాగర్ పైన గల ప్రాజెక్టులకు భారీగా నీరు వస్తున్నందున ఆయకట్టుకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మందులు అందుబాటులో ఉంచాలని వినతి

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని సామాజిక కార్యకర్త మన్సూర్ అలీ కోరారు. ఈమేరకు శుక్రవారం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ కరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

మొహర్రం వేడుకలు

హుజూర్‌నగర్ : మత సామరస్యానికి ప్రతీక మొహర్రం అని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలలో ఆయన పాల్గొన్నారు. ముజావర్ షేక్ సైదా, నాగులుమీర, సైదా, భక్తులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరించాలి



చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో సమ్మె చేస్తున్న జీపీ కార్మికులు

మఠంపల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్, ఎంపీడీఓ జానకిరాములుకు అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు హుస్సేన్, సయ్యద్ రన్‌మియా, ముత్యాలు, ఇంటి రవి, ఎం.మైసయ్య, మోతీలాల్, పిచ్చయ్య, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె

చిలుకూరు : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేసున్న సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కట్టెకోల శ్రీనివాస్‌రావు, జీపీ కార్మికులు తిరగమళ్ల వెంకటేశ్వర్లు, జిల్లా వెంకటి, షేక్ జాకీర్‌హుస్సేన్, వడ్రాణపు తిరపయ్య, పట్టపాక నాగేశ్వరరావు, దానియా, సైదయ్య, నాగేంద్రబాబు, శ్రీను, కిరణ్, కృష్ణయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

వేపమండలతో వినూత్న నిరసన

కోదాడరూరల్ : తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని జీపీ కార్మికులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కోదాడలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం 23వ రోజుకు చేరుకుంది. సీఎం కేసీఆర్ మనసు్స చలించి తమ డిమాండ్లను నెరవేర్చే విధంగా చూడాలని కార్మికులు వేపమండలు చేతపట్టి ఎల్లమ్మ పాటలతో వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముత్తయ్య, లింగయ్య, కొండలు, కరీం, ఉష తదితరులు ఉన్నారు.

నడిగూడెం : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్.అంజి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ వర్కర్ల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామ పంచాయతీ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, వేతనాలు ప్రతి నెల ఒకటో తేదీన చెల్లించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షుడు చిమట నాగరాజు, వెంకన్న, కమలాకర్, అనిల్, శ్రీకాంత్, నాగరాజు, వెంకటమ్మ, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికులపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికుల నిరవధిక సమ్మెను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషణబోయిన హుస్సేన్, జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ హసన్‌మియా, ఉపాధ్యక్షుడు కొండల్, రత్నం, యల్లమ్మ, నాగరాజు తదితరులు ఉన్నారు.